ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

శుక్రవారం 13 డిసెంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

# అల్లు అర్జున్ అరెస్ట్ దురదృష్టకరం



## బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్

యాక్టర్ ఒక్కరే అన్ని విషయాలు చూసుకోలేరు. ఘటనకు ఒక్కరినే బాధ్యుడిని చేయడం సరికాదు

# అర్జున్‌కు 14 రోజుల రిమాండ్

నాంపల్లి కోర్టు అల్లు అర్జున్ కు 14 రోజుల రిమాండ్ విధించింది. హైకోర్టు తీర్పు వచ్చే వరకు ఆగాలని కోరిన ఆయన తరపు లాయర్లు, క్వాష్ పిటిషన్ విచారణ జరుగుతోందని తెలిపారు. తనపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయాలని అర్జున్ పిటిషన్ వేయడం విదితమే.



## అల్లు అర్జున్‌కు బీపీ, షుగర్, కొవిడ్ పరీక్షలు

హైదరాబాద్: సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు ముగిశాయి. అనంతరం ఆయన్ను పోలీసులు నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, కొవిడ్-19 టెస్ట్ కూడా చేసినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు.

అన్ని పరీక్షల్లో ఆయనకు సాధారణ ఫలితాలు వచ్చాయని వెల్లడించారు. ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించామని, భద్రతా కారణాల రీత్యా ఆయనను సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. అరెస్ట్ అంశంలో చట్టప్రకారం ముందుకెళ్తున్నామని పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షల సందర్భంగా గాంధీ ఆస్పత్రికి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఆయన అభిమానులు, రోగులకు సహాయంగా వచ్చిన వారి బంధువులు ఎగబడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ కనిపించారు. ఆస్పత్రి సిబ్బంది కూడా అల్లు అర్జున్‌ను ఫొటోలు తీసేందుకు ఆసక్తి చూపారు.




## గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు

హైదరాబాద్: ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్‌ను పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. 'పుష్ప-2' సినిమా బెనిఫిట్‌షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న ఘటనపై నమోదైన కేసులో ఆయన్ను అరెస్ట్ చేశారు. గాంధీ ఆస్పత్రి సూపరింటెండెట్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలుత చిక్కడపల్లి పీఎస్‌కు తరలించిన పోలీసులు.. అక్కడ అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన్ను విచారించారు.



## అల్లు అర్జున్ నివాసానికి చిరంజీవి దంపతులు

హైదరాబాద్: సంధ్య థియేటర్ వద్ద ఘటనకు సంబంధించిన కేసులో నటుడు అల్లు అర్జున్ అరెస్టు అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ అల్లు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. మరోవైపు, నాగబాబు కూడా అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు.

## పోలీసుల వైఫల్యమే : రాజాసింగ్



సంధ్య థియేటర్ ఘటనకు అల్లు అర్జున్ కారణం కాదు. పోలీసుల వైఫల్యమే కారణం. ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలి.

## కోర్టులో పిల్ వేస్తా: కేఏ పాల్

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందించారు. అల్లు అర్జున్‌ను వెంటనే విడుదల చేయకుంటే తాను కోర్టులో పిల్ వేస్తా. సంధ్య థియేటర్ దుర్ఘటనలో ఓ మహిళ మృతి చెందిన కేసులో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసినట్లు తనకు తెలిసింది. పుష్కరాలు సహా వివిధ ఘటనల్లో జరిగిన తొక్కిసలాట కారణంగా కొంతమంది మృతి చెందితే చంద్రబాబును పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయలేదు.





## ఇందులో నా జోక్యం ఉండదు సీఎం రేవంత్ రెడ్డి

చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ఇందులో నా జోక్యం ఏమీ ఉండదు. చట్టం ముందు అంతా సమానమే.



## అరెస్టును తప్పుబట్టిన కేంద్రమంత్రి సంజయ్

అల్లు అర్జున్ అరెస్ట్‌ను తప్పుబట్టారు. తొక్కిసలాటలో మహిళ మృతి దురదృష్టకర. తొక్కిసలాటకు ప్రభుత్వ వైఫల్యమే కారణం.

## ఈ ఘటనలో విఫలమైంది ఎవరు? మాజీ మంత్రి కేటీఆర్

అల్లు అర్జున్ అరెస్ట్‌ను ఖండిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. "జాతీయ అవార్డు పొందిన ఒక నటుడిని అరెస్టు చేసిన తీరు పాలకుల అభద్రతా భావానికి నిదర్శనం. తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి నా సానుభూతి ఎప్పుడూ ఉంటుంది. కానీ, ఈ ఘటనలో విఫలమైంది ఎవరు? అల్లు అర్జున్‌ను సాధారణ నేరస్తుడిలా చూడటం సరికాదు. తొక్కిసలాట ఘటనకు ఆయన నేరుగా బాధ్యుడు కాదు. బన్ని అరెస్టు తీరును ఖండిస్తున్నా. తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ బాధ్యుడని అరెస్టు చేశారు. ఇదే లాజిక్‌తో రేవంత్‌రెడ్డి కూడా అరెస్టు



చేయాలి. హైడ్రా వల్ల ఇద్దరి మరణానికి రేవంత్ కారణమయ్యారు" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. "అభద్రతాభావం కలిగిన నాయకుడు తన చుట్టూ ఉన్న ప్రజలకు ఎల్లప్పుడూ వెన్నుపోటు పొడుస్తూనే ఉంటాడు" -రాన్ కార్పెంటర్ అంటూ కొటేషన్‌ను కేటీఆర్ ఈ పోస్ట్‌తో పంచుకున్నారు.

## ఘటనకు అసలు కారకులు, రాష్ట్ర పాలకులే : మాజీ మంత్రి హరీశ్‌రావు

అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు?.సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. ఘటనకు అసలు కారకులు, రాష్ట్ర పాలకులే. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే.

